

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

మంగళవారం 08, జులై 2025 పేజీలు - 8


## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై

# జిల్లా అధికారులు దృష్టి కేంద్రీకరించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ జిల్లా బ్యూరో**

ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని తాను మార్క్ చేసిన ఫిర్యాదులను తిరిగి కింది స్థాయికి మార్క్ చేయకుండా ప్రత్యక్షంగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం వివిధ అంశాలపై జిల్లా అధికారులతో సమీక్షించారు. జిల్లా స్థాయిలో వచ్చిన ఫిర్యాదులు జిల్లా అధికారులతో పాటు, మండల స్థాయి అధికారులకు మార్క్ చేయడం జరుగుతున్నదని అయితే అలా వచ్చిన వాటిని అధికారులు వారి స్థాయిలోనే పరిష్కరించే చర్యలు తీసుకోవాలని, అలా కాకుండా తిరిగి కింది స్థాయికి పంపించవద్దని, ఒకవేళ సమస్యను పరిష్కరించడంలో ఏమైనా ఇబ్బంది ఉంటే పిర్యాదుదారుకు స్పష్టంగా తెలియజేయాలని చెప్పారు. రేషన్ కార్డుల దరఖాస్తులను పౌరసరఫరాల అధికారులు క్షుణ్ణంగా పర్యవేక్షించాలని, రేషన్ కార్డుకు చేసుకున్న దరఖాస్తు తిరస్కరణకు గురైతే స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు వారి పరిధిలోని కేజీబీవీలను సందర్శించాలని, కేజీబీవీలలో తక్షణ పనుల నిమిత్తం 20000 రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, అయితే సంబంధిత కేజీబీవిల ప్రత్యేక అధికారులు వారికి నచ్చిన పనులు కాకుండా, అవసరమైన వాటిని ప్రతిపాదించాలని సూచించారు .చాలా కేజీబీవీలలో కోతుల బెడద కారణంగా ఫెన్సింగ్ అవసరం ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, సిమెంట్ ఫెన్సింగ్ కు ఎక్కువ ఖర్చు అయ్యే అవకాశం ఉన్నందున, ఇతర ఫెన్సింగ్ ప్రతిపాదించాలని చెప్పారు. కాగా ఈ సోమవారం మొత్తం (70) ఫిర్యాదులు రాగా, రెవిన్యూ శాఖకు (47),జిల్లా అధికారులకు (23) వచ్చాయి. అదనపు కలెక్టర్లు జె.శ్రీనివాస్, నారాయణ అమిత్, స్పెషల్ కలెక్టర్ సీతారామారావు, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, గృహ నిర్మాణ పీడీ రాజకుమార్, ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి ,జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.



# మానవీయ కోణంలో భూ సమస్యలకు పరిష్కారం చూపాలి

### రెవెన్యూ, అటవీ అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

పేద ప్రజలు దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. డాక్టర్ బి. ఆర్, అంబేద్కర్ సచివాలయంలో సోమవారంనాడు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంలో భూ సమస్యలపై మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కె. జానా రెడ్డి, నాగార్జున సాగర్ శాసన సభ్యులు కె. జయవీర్ రెడ్డి, రెవెన్యూ శాఖ సెక్రటరీ డి ఎస్.లోకేష్ కుమార్, నల్గొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ రత్నాకర్, మిగతా 3లో

# దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలి

### - కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి జిల్లా బ్యూరో**

ప్రజావాణిలో వచ్చిన అర్జీలకు అధిక ప్రాధాన్యమిస్తూ సత్వర పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 48 అర్జీలను, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి తో కలసి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 34, జిల్లా పంచాయతీ శాఖ 5, జిల్లా వ్యవసాయ శాఖ 2, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ 2, హౌసింగ్, డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్, మున్సిపాలిటీ,జిల్లా సంక్షేమ శాఖ, ఇరిగేషన్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు, బడిబాట, వనమహోత్సవం, ఇందిరా మహిళా శక్తి వంటి కార్యక్రమాల పై జిల్లా అధికారులతో సమీక్షించారు. జిల్లాలో మొదటి విడతలో గ్రామాల్లో మంజూరీ అయినా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఇంకా పునాది తీసుకొనని వారిని త్వరగా తీసుకునేలా మండలం తహసీల్దార్లు, మిగతా 3లో

# అందర్ భాహర్‌లో పట్టుబడ్డ పేకాట రాయుళ్ళు





నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : ఎప్పటినుండో గుట్టుచప్పుడు కాకుండా నేరేడుచర్ల పట్టణ, పరిసర ప్రాంతాల్లో నడుస్తున్న అనధికారిక పేకాట వస్తావరాల్లో పెద్ద ఎత్తున నడుస్తున్న ఒక స్థావరం పై జిల్లా పోలీస్ యంత్రాంగం మెరుపు దాడి నిర్వహించడంతో పేకాటరాయిడ్లను కట్టుబడి చేసినట్టు తెలుస్తోంది. శనివారం రాత్రి సుమారు పది గంటల ప్రాంతంలో నేరేడుచర్ల పరిధిలోని రామగిరి చెరువుకుంట దగ్గరలో చెట్ల పొదల్లో గత కొంతకాలంగా పేకాట నడుస్తోందని దారి పొడవును సమాచార అందించి అప్రమత్తం చేసేందుకు కొరియర్లను ఏర్పాటు చేసుకొని పకడ్బందీగా నడిపిస్తున్నట్లు సమాచారం జిల్లా పోలీస్ యంత్రాంగానికి నిగా వ్యవస్థల ద్వారా తెలియడంతో మెరుపు దాడి నిర్వహించగా చుట్టు పొలాలు ఉండడంతో కొందరు మాత్రమే పట్టు పడగా అక్కడ ఎవరెవరు ఆడారో పూర్తి సమాచారాన్ని పట్టుబడిన వారి నుంచి సేకరించి ఒక్కరొకరుగా వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. సుమారు 24 మందికి పైగా అందర్ బాహర్ ఒక్క గంటలో వేలు, లక్షల రూపాయల పోగొట్టుకునే భయంకరమైన ఆట ఆడుతున్నట్లు తెలుస్తోంది. అందులో కొందరు ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ ప్రముఖులు, వ్యాపార వర్గాలకు సంబంధించి పలు ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. పట్టుబడినా వార్త బయటికి పొక్కకుండా చీమ చిటుక్కుమంటే సోషల్ మీడియా, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో సమాచారం దావానలంగా వ్యాపించే పరిస్థితి ఇంత పెద్ద ఎత్తున జిల్లా యంత్రాంగం దాడి నిర్వహించి పట్టుబడి చేసిన బయటకు ఎలాంటి సమాచారం పొక్కనీయకుండా కొందరు జాగ్రత్త పడుతున్నట్టు సమాచారం. ఈ విషయాన్ని స్థానిక ఎస్సై వివరణ కోరగా 17 మంది పేకాట ఆడినట్లు ఐదుగురిని అరెస్టు చేసినట్లు తెలిపారు. మిగిలినవారు పరారీలో ఉన్నట్లు నేరేడుచర్ల ఎస్సై రవీందర్ నాయక్ తెలిపారు. జూదానికి బానిసై కుటుంబాలు నాశనమవుతున్న వ్యసనానికి అలవాటుపడ్డ పేకాట రాయుడులు మాత్రం ఎక్కడ ఆట ఆడిస్తే అక్కడకు వలస వెళ్లి మరి తమ జూద ప్రతిభను ప్రదర్శిస్తూ ఉన్నారు. తెలంగాణలో నిషేధిత జాబితాలో ఉన్న జూదం పై పూర్తిస్థాయిలో నియంత్రణ జరగకుంటే వందలాది కుటుంబాలు వీధిన పడే ప్రమాదం ఉంది.

సూర్య



# నిజాం మృతి రాజకీయాలకు తీరనిలోటు



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్‌: మాజీ సర్పంచ్ ఎం.డి నిజామొద్దీన్ మృతి ఈ ప్రాంత రాజకీయాలకు తీరనిలోటు అని సిపిఎం మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని లింగగిరి గ్రామంలో రంగారెడ్డి నిజామొద్దీన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిజామొద్దీన్ సర్పంచ్‌గా, భార్య జడ్‌పిటిసిగా మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. కార్యక్రమంలో పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం,వట్టెపు సైదులు, పోసనబోయి హుస్సేన్, శీలం శ్రీను, వెల్లంశెట్టి వీరస్వామి, శీలం వెంకన్న పాల్గొన్నారు.

# ఎరువుల కొరత లేకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవాలి



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్‌: ఈ వానాకాలం సీజన్‌లో రైతులకు ఎరువుల కొరత రాకుండా ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయం జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ఆమట్లాడుతూ ఇప్పటికే వ్యాపారస్తులు యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరలించి అధిక ధరలకు విక్రయిస్తున్నారన్నారు.వానాకాలం ప్రారంభంనే ఇలా ఉంటే ఇక ముందు ఎలా ఉంటుందో ఆలోచిస్తేనే భయంగా ఉందని ఆయన అన్నారు. కోదాడ లాంటి పట్టణాలలో వ్యాపారస్తులు సమావేశాలు ఏర్పాటు చేసుకుని యూరియాను విక్రయించబోమని తీర్మానాలు చేసుకుని పత్రికా ప్రకటనలు ఇవ్వడం పరిస్థితితీవ్రతకు అద్ధం పడుతుందని ఆయన అన్నారు. రాబోయే రోజులో రైతులకు చూడాలని, అధిక ధరలకు అమ్మకుండా చూడాలని, ప్రభుత్వం అందుకు తగ్గ ప్రణాళికలను తయారు చేసుకుని రైతులు ఇబ్బంది పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుండు వెంకటేశ్వర్లు, దేవరం మల్లీశ్వరీ, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు యల్లావుల రమేష్, జడ శ్రీనివాస్, దొంతగాని సత్యనారాయణ పాల్గొన్నారు.

# సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ జావీద్‌ను అరెస్టు చేసిన ఏసీబీ అధికారులు



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా మిర్యాలగూడలో సివిల్ సప్లైలో డిప్యూటీ తహసీల్దారుగా విధులు నిర్వహిస్తున్న జావీద్‌ను సోమవారం ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. సివిల్ సప్లై శాఖలో సీజ్ చేసిన వాహనాలను విడుదల చేసేందుకు బాధితుడు నుంచి సుమారు 75 వేల డిమాండ్ చేసిన కేసులో పరారీలో ఉన్నాడు. దీంతో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జావిద్‌ను సస్పెండ్ చేశారు. అప్పటినుంచి పరారీలో ఉన్న డిప్యూటీ తాసిల్దార్ జావీద్‌ను సోమవారం ఏసీబీ అధికారులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సమాచారం. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఎస్‌పిఆర్ స్కూల్ యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలి

## బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ డంపింగ్ యార్డ్ అతి సమీపంలో ఎస్‌పిఆర్ పాఠశాల, హాస్టల్ నిర్వహించి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఎస్‌పిఆర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్‌కి వినతి పత్రం అందించడం జరిగింది ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ మిర్యాలగూడ గూడూరు సమీపంలో ఎస్ ,పి ,ఆర్ పాఠశాల, హాస్టల్ డంపింగ్ యార్డ్‌కి అతి సమీపంలో నిర్వహించడం వలన డంపింగ్ యార్డ్ నుంచి వచ్చే పొగ దుర్వాసన వల్ల విద్యార్థులు అనారోగ్యం సమస్యకు గురయ్యే అవకాశం ఉంది అని తెలిసినప్పటికీ కూడా విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతూ అక్కడ పాఠశాల, హాస్టల్ నిర్వహిస్తున్న యాజమాన్యాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు అలాగే పాఠశాల ఆవరణ నుండి హెవీ కరెంట్ లైన్ వెళ్లడం వలన విద్యార్థులు కరెంటు రేడియేషన్ కు గురై మెదడు ఎదుగుదల ఆగిపోయే ప్రమాదం కూడా ఉంటుంది కాబట్టి ఇలాంటి ప్రమాదకర ప్రాంతంలో పాఠశాల మరియు హాస్టల్ నిర్వహించి విద్యార్థుల ప్రాణాలతో చెలగాడమాడుతున్న ఎస్, పి ,ఆర్ యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని కోరడం జరిగింది అని ఆయన అన్నారు.. కార్యక్రమం లో గంగాధర్, నరేష్, శైలేందర్, రమేష్, నవీన్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం పట్టివేత



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ మండల పరిధిలో సోమవారం ఉదయం 10 గంటలకు రవీంద్రనగర్ లోని రైల్వే స్టేషన్ రోడ్డు పక్కన గల శబరీష హోటల్ టిఫిన్ యజమాని అక్రమంగా బీర్లు, విస్కీ కలిగి ఉండి హోటల్ నందు అమ్ముచున్నారనే పక్క సమాచారం మేరకు రూరల్ ఎస్సై లక్ష్మయ్య తన సిబ్బందితో వెళ్లి తనిఖీ చేయగా హోటల్ యజమాని అయినా బాణాల శ్రీనివాస్ రెడ్డి అను వ్యక్తి హోటల్లో సుమారు 31 లీటర్ల వివిధ రకాల పేర్లతో ఉన్నటువంటి బీర్లు, 28 లీటర్ల పేర్లతో వివిధ రకాల విస్కీ బాటిల్లను అక్రమంగా కలిగి ఉండగా పంచనామ నిర్వహించి రూరల్ ఎస్సై లక్ష్మయ్య స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేయనైనది.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ మండల పరిధిలో సోమవారం నమ్మదగిన సమాచారం మేరకు ఆలగడప గ్రామ శివారులో అక్రమముగా ఇసుకను తరలిస్తున్నారు అనే సమాచారం మేరకు ఆలగడప గ్రామ శివారులో పెట్రోలింగ్ సిబ్బంది వెళ్లగా ఒక ట్రాక్టర్‌లో ఇసుక నింపుకొని వస్తూ పోలీస్ వారిని చూసి ట్రాక్టర్ డ్రైవర్ ట్రాక్టర్ ట్రాలీని అక్కడే వదిలి ఇంజన్ తో పాటు పారిపోయినాడు, అట్టి ట్రాక్టర్ ట్రాలీకి ఎటువంటి నెంబర్ లేదు ట్రాక్టర్ డ్రైవర్ యాజమాని వివరాలు తెలుసుకునగా ఆలగడప గ్రామానికి చెందిన డ్రైవర్ కత్తుల జగన్, యాజమాని అట్టి ట్రాక్టర్ ట్రాలీని పోలీస్ స్టేషన్‌కు తరలించి ట్రాక్టర్ డ్రైవర్, యాజమానిపై కేసు నమోదు చేయనైనది. ఎటువంటి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోనబడును రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.

## స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్

# ప్రభుత్వాల బిక్ష కాదు విద్యార్థుల హక్కు

### - విద్యార్థుల స్కాలర్షిప్‌లపై బిఆర్‌యస్, కాంగ్రెస్ దొందు దొందే

### - ఎస్‌ఎఫ్‌ఐ కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మంపాటి శంకర్

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించి సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మంపాటీ శంకర్ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల కాలంగా ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్షిప్స్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్షిప్స్ అనేది ఆర్థికంగా వెనుకబడిన పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్యా అవకాశాలను అందించడానికి భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అది ఎవరి బిక్ష కాదని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు ఉన్నత విద్య అందుకుని ఈ సమాజంలో ఉన్నతమైన స్థాయిలో ఉండటం ద్వారానే ఈ సమాజాభివృద్ధి సాధ్యమవుతుందిన్నారు గత ఆరు సంవత్సరాల నుండి 8000 కోట్లుపై ఫీజు రియంబర్స్ మెంట్ , స్కాలర్షిప్స్ రాకపోవడంతో విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఈరాష్ట్రంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచిన విద్యార్థులకు స్కాలర్షిప్స్ విడుదల చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. అంతేకాకుండా భారత దేశంలోనే విద్యాశాఖ మంత్రి లేని రాష్ట్రం కేవలం తెలంగాణ రాష్ట్రం అన్నారు ప్రజా పాలన పేరు తో మాయమాటలు చెప్పుతూ కాలం గడుపుతుందన్నారు అదేవిధంగా స్కాలర్షిప్ విడుదల చేయకపోవడంతో విద్యార్థుల జీవితాలు అంధకారంలోకి నెట్టబడుతున్నాయి. ఈ సమస్యపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని విమర్శనాత్మకంగా పరిశీలించుకోవాల్సిన అవసరం ఉంది అన్నారు .సకాలంలో స్కాలర్షిప్ రాక విద్యార్థుల జీవితాలపై తీవ్రమైన ప్రభావం చూపుతోంది. ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ సకాలంలో చెల్లించకపోతే, విద్యార్థులు తమ కళాశాల ఫీజులను స్వంతంగా చెల్లించలేక, విద్యను మధ్యలోనే ఆపివేయాల్సి వస్తుంది. సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ నిధులు ఆలస్యం కావడంతో లక్షలాది విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. కొంతమంది విద్యార్థులు అప్పులు తీసుకోవడం లేదా పార్ట్-టైమ్ ఉద్యోగాలు చేయడం వంటి కఠిన ఎంపికలను ఎదుర్కొన్నారు, ఇది వారి విద్యా నాణ్యతను దెబ్బతీసింది. ఇది ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య వైఖరిని స్పష్టంగా కనిపిస్తుందన్నరు. ఈప్రభుత్వం ఈ స్కాలర్షిప్‌లను విడుదలలో పారదర్శకత లేకపోవడం వల్ల విద్యార్థులు నష్టపోతున్నారు. ఇది ప్రభుత్వం యొక్క నీతి లేని రాజకీయ వైఖరిని బహిర్గతం చేస్తుంది అన్నారు.విద్యా సంస్థలపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతోంది. ఫీజు రియంబర్స్మెంట్ నిధులు సకాలంలో చెల్లించకపోతే, కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాలు ఆర్థిక సంక్షోభంలో కొరిగిపోతాయి. ఇది విద్యా నాణ్యతను దెబ్బతీస్తుంది, ఉపాధ్యాయుల జీతాలు ఆలస్యం అవుతాయి, మౌలిక సదుపాయాల అభివృద్ధి స్తంభిస్తుంది. ఈ విధంగా, ప్రభుత్వ నిర్లక్ష్యం విద్యా వ్యవస్థ మొత్తాన్ని ప్రమాదంలోకి నెట్టివేస్తుంది.అంతేకాక సామాజిక అసమానతలు మరింత పెరుగుతాయి. ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ఎక్కువగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థుల కోసం తీసుకురావడం జరిగింది. కానీ నిధులు ఆలస్యం అవడం వల్ల ఈ విద్యార్థులు విద్యా అవకాశాలను కోల్పోతారు, ఇది సామాజిక ఎదుగుదలను అడ్డుకుంటుంది. ఇది ప్రభుత్వం యొక్క సామాజిక న్యాయ హామీలను ఒక ఊహాజనిత ఆలోచనగా మార్చేస్తుంది. ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడం అనేది ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం, అసమర్థత,స్పష్టంగా కనబడుతుందని అన్నారు ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల బకాయిలను విడుదల చేయాలని లేకపోతే రాష్ట్రంలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్, రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదా,డివిజన్ అధ్యక్షులు జగన్ నాయక్, జిల్లా కమిటీ సభ్యులు న్యూమాన్,ప్రసన్న, సంపత్,డివిజన్ ఉపాధ్యక్షుడు అనిల్,డివిజన్ కమిటీ సభ్యులు అఖిల్,కోటేష్,సాయి మణి,బన్నీ, తరుణ్,కిరణ్, వెంకటేష్,రఘు తదితరులు పాల్గొన్నారు.



## రాబిస్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

### మండల పశువైద్య అధికారి డాక్టర్ ఉష



బీబీనగర్,మేజర్,న్యూస్ః రాబిస్ వ్యాధిపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని మండల పశువైద్య అధికారి డాక్టర్ ఉష అన్నారు.సోమవారం అంతర్జాతీయ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలోని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు రేబిస్ వ్యాధిపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబిల్ ప్రాణాంతక వ్యాధి అని కుక్క కాటుకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.కుక్క కరచిన వెంటనే శుభ్రమైన నీటితో కడగాలని,వెంటనే వైద్యుడిని సంప్రదించాలని సూచించారు.పెంపుడు కుక్కల టీకాలు వేయించాలని అన్నారు.రాబిస్ వ్యాధిపై విద్యార్థులకు,యువతకు ప్రతీ ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### గంజాయి విక్రయిస్తూ ఇంట్లో దొంగతనాలకు పాల్పడుతున్న

## ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



చిట్యాల, మేజర్‌న్యూస్ : నల్లగొండను గంజాయి రహిత జిల్లాగా చేయాలనే ఉద్దేశంతో నలగొండ ఎస్పీ శరత్చంద్ర పవర్ ఆదేశాల మేరకు నార్కట్‌పల్లి సీఐ కె నాగరాజు ఆధ్వర్యంలో చిట్యాల ఎస్ఐ మామిడి రవికుమార్ పలు బృందాలుగా ఏర్పడి గాలిస్తున్న సమయంలో సోమవారం ఉదయం 6 గంటలకు చిట్యాల శివారులోని రైల్వే స్టేషన్ క్రాస్ రోడ్డు వద్ద జల్సాలకి అలవాటు పడి, అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను చిట్యాల పోలీసులు అరెస్టు చేశారు. నార్కట్‌పల్లి సీఐ కె.నాగరాజు, చిట్యాల ఎస్ఐ మామిడి రవికుమార్ విలేకరుల సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం గత నెల 30న వట్టిమర్తి కెనరా బ్యాంక్ మేనేజర్ గుంటూరి చైతన్య ఇంటిలో లెనోవా లాప్టాప్, మూడు వాచీలు, ఒక సెల్ ఫోన్ దొంగతనం జరిగిందని ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిట్యాల రైల్వే స్టేషన్ ప్రాంతంలో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతున్నారని సమాచారం రాగా ఎస్సై మామిడి రవికుమార్ సిబ్బందితో వెళ్లి వారిని అరెస్టు చేసి విచారించగా వారి వద్ద నుండి 5 లక్షల రూపాయల విలువ గల ఒక కేజీ 250 గ్రాముల గంజాయి, లెనోవో ల్యాప్‌టాప్, మూడు వాచ్‌లు, ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు శివకుమార్, మనోజ్ కుమార్ ఇద్దరు హైదరాబాద్ లోని బి.ఎన్.రెడ్డినగర్‌లో నివాసం ఉంటూ నార్కట్‌పల్లి సమీపంలోని చెరువుగట్టు దర్శనానికి వస్తూ మార్గమధ్యంలో గంజాయి వంటి మత్తు పదార్థాలు అమ్ముతూ, తాళాలు వేసిన ఇండ్లను లక్ష్యంగా చేసుకొని తాళాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్నారు వీరి నుండి ఇనుప రాడ్డులను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. వీరిద్దరి పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు పోలీసులు తెలిపారు. వీరిని పట్టుకొనడంలో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ మామిడి రవికుమార్, హెడ్ కానిస్టేబుల్‌లు మధు, రాంబాబు, కానిస్టేబుల్‌లు వెంకట్, వెంకన్న, ఖలీమ్, సాయి, ఆనంద్, జాన్ రెడ్డి లను అభినందించినట్లు తెలిపారు.

## ప్రమాదవశాత్తు చెరువులో మునిగి వ్యక్తి మృతి



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః ప్రమాదశావశాత్తు చెరువులో మునిగి వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం మండలంలోని దాసారం గ్రామంలో చోటు చేసుకుంది.నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం పెన్‌పహడ్ మండలం నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన పర్సనబోయిన సైదులు (47) ఈ నెల 6వ తేదీన రాత్రి సమయంలో నేరేడుచర్ల మండలంలోని దాచారం గ్రామశివారులో గల ఎర్రకుంట చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లగా చేపలు పట్టే క్రమంలో ప్రమాదవశాత్తు కాళ్లకు వల చుట్టుకుని నీటమునిగి ఊపిరి ఆడక చనిపోయాడని, మృతుని కుమారుడు పర్సనబోయిన రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## దళిత వాడల అభివృద్ధి కై నిధులు మంజూరు చేయాలి

### – బర్రె జహంగీర్

భువనగిరి జిల్లా బ్యూరో



భువనగిరి పట్టణంలోని రాంనగర్, సీతీనగర్, జంకన్‌గూడెం అభివృద్ధికీ సహాకారించండీ అని ఎమ్మెల్యే కుంభంను కోరిన బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ దళితవాడల అభివృద్ధికై నిధులు మంజూరు చేయాలని భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డిని విజ్ఞప్తి చేశారు. భువనగిరి మున్సిపల్ పట్టణంలోని 8వ వార్డు రామ్‌నగర్‌లో కమ్యూనిటీ హాల్, పాఠశాల నూతన భవన నిర్మాణం, సీతానగర్, జంకన్‌గూడెం కాలనీలలో సీసీ రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఇతర అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు ప్రారంభించాలని కోరుతూ సోమవారం 8వ విర్డులల్లో ఉన్న సమస్యలను గురించి వినతి పత్రం ద్వారా ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డికి అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి మున్సిపల్ పట్టణంలో గత టిఆర్ఎస్ కౌన్సిలర్ పాలకవర్గం 10 సంవత్సరాల నిర్లక్ష్యం వల్ల రాంనగర్ అంటే నేడు అందరికీ ఆదర్శంగా ఉండాల్సిన కాలనీలో డ్రైనేజీలు లేక మురికి నీరు నిలువ ఉంటుందని దీనివల్ల ప్రజలు రోగాల బారిన ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా సీతా నగర్ జంకన్ గూడెం కాలనీలలో డ్రైనేజీ సరిగ్గా లేక ప్రజలు ప్రయోగాంతులకు గురవుతున్నారని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించాలని, కొన్ని సంవత్సరాల క్రితం నూతనంగా ఏర్పడ్డ నంద గుట్ట నూతన కాలనీ లో మంచినీటి వసతి లేక తీవ్ర ఇబ్బందులకు కాలనీవాసులు గురవుతున్నారు. అదేవిధంగా మురికి కాలువలు, సీసీ రోడ్లు మీరు పట్టణంలో అభివృద్ధి చేస్తున్న క్రమంలో వాడుకుని నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కుంభం నీ ఆయన కోరారు. ఆయనతోపాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉడుత రమేష్, కుర్మ సుధాకర్, ఎండి ఇఫ్తాకర్, కరుణాకర్,పరశరామ్, ఏడవెల్లి శ్రీను, ఎండి షఫీ, తదితరులు పాల్గొని వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

## మానవీయ కోణంలో భూ సమస్యలకు పరిష్కారం చూపాలి

(మొదటిపేజీ తరువాయి)

రెవిన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిన్న చిన్న సమస్య లను సాకుగా చూపించి సమస్యలను జఠిలం చేయవద్దని అటవీశాఖ అధికారులకు సూచించారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 40-50 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు కల్పించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అయితే వివిధ నిబంధనలు చూపుతూ ఆ భూములు అటవీశాఖకు చెందినవని అటవీ అధికారులు కొర్రీ వేస్తున్నారని అన్నారు. ఈ అంశంపై రెవెన్యూ, ఫారెస్ట్ విభాగాలు సమన్వయంతో పనిచేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలి

(మొదటిపేజీ తరువాయి)

యంపిడిఓలు, మండల ప్రత్యేక అధికారులు చొరవ చూపాలన్నారు. బేస్మెంట్ తీసుకున్న వారికి ప్రతి సోమవారం లక్ష రూపాయలు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల పై నమ్మకం పెరిగిందని చాలా మంది ప్రైవేట్ స్కూల్లో చదివిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ తీసుకుంటున్నారన్నారు. వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటేందుకు మొక్కల సిద్ధంగా ఉన్నాయన్నారు. మొక్కలు నాటిన తర్వాత, నాటిన మొక్కలు సంరక్షించే బాధ్యత కూడా మొక్కను నాటిన వారిపై ఉందన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందన్నారు. మహిళలకు సోలార్ ప్లాంట్, పెట్రోల్ బంకులు, మహిళా శక్తి క్యాంటీన్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. జిల్లా అధికారులందరూ ఈ కార్యక్రమల పై శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వెల్మకన్నె గ్రామానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తా

### – కాంగ్రెస్ పార్టీ గట్టుప్పల మండలం ఉపాధ్యక్షులు రావుల రమేష్

### – ఎమ్మెల్యే ఆదేశాలతో కంప చెట్లు తొలగింపు

### – హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

మునుగోడు, మేజర్‌న్యూస్ : వెల్మకన్నె గ్రామానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని కాంగ్రెస్ పార్టీ గట్టుప్పల మండలం ఉపాధ్యక్షులు రావుల రమేష్ అన్నారు. మునుగోడు నియోజకవర్గం గట్టుప్పల మండలం వెల్మకన్నె గ్రామం నుంచి కొంపెల్లి వెళ్లే దారిలో ముత్యాలమ్మ గుడి స్మశావాటిక దగ్గర కంపచెట్లు రోడ్డుకు అడ్డంగా పెరిగి ప్రమాదకరంగా మారాయి. దీంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, గత నెలలో రోడ్డుకు అడ్డంగా కంపచెట్లు ఉండటంతో గట్టుప్పల డిప్యూటీ తహసీల్దార్ ప్రమాదానికి గురి అయినారు. ఇట్టి విషయం ఇటీవల మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళమన్నారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తొలగించని ఆదేశాలు ఇచ్చారనీ తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సోమవారం జేసీబి సహాయంతో సొంత ఖర్చులతో ఆయన తొలగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వెల్మకన్నె ఊరికి సేవ చేయడం తన బాధ్యతని ముందుకు వచ్చి సహయం చేసి వచ్చి కంప చెట్లను తొలగించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వెల్మకన్నె గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణ, ఎల్లప్ప, మల్లయ్య, శంకర్, రాజు, శ్రీకాంత్, భీమనపల్లి సుధాకర్, లింగయ్య,మహేష్ ,ప్రవీణు, శీను తదితరులు పాల్గొన్నారు.



# దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేయాలి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేయాలని టీఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బందెల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ గత బి.ఆర్. ఎస్.ప్రభుత్వ హాయంలో దళిత సంక్షేమానికి దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టడంతోపాటు ఒక్కొక్కరికి 10 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబ అభివృద్ధికి తోడ్పాటును ఇచ్చిందని, ఈ క్రమంలో మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు సంబంధించిన దళిత బంధు నిధులు 10 లక్షల రూపాయలకు మొదటి దపాగా మూడు లక్షల రూపాయలు అసెంబ్లీ ఎన్నికల ముందు ఒక్కొక్కరి అకౌంట్‌లో డబ్బులు వేసిందని తెలిపారు. అట్టి నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేయాలని బ్యాంక్ అధికారులకు ఆదేశించి ఏడాది దాటిన నేటికీ అతిగతీ లేదన్నారు. దళితుల అభివృద్ధికి పాటుపడుతున్నామని అంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిధుల విడుదల అధికారులు ఎందుకు జాప్యం చేస్తున్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ పథకం డబ్బులు విడుదల చేయాలని అనేకసార్లు ఉన్నతాధికారులకు వినతి పత్రాలు అందచేశామన్నారు. అధికార పార్టీ దళిత ప్రజా ప్రతినిధులు, నాయకులు ఈ దళిత బంధు నిధుల విడుదలపై స్పందించాలని కోరారు. దళిత బంధు నిధులు ఫ్రిజ్ చేసినా అధికారులపై త్వరలో ఎమ్మార్పీఎస్ నుంచి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట నాయకులు కూరెళ్ళ ప్రశాంత్, చెడిపల్లి అజయ్, రాములు తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులను కలిసిన భూక్య శంకర్ నాయక్



మోతే, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీకి కొత్తగా ఎన్నికైన అధ్యక్షులు రామచందర్ రావును హైదరాబాద్‌లో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మోతే మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు భూక్య శంకర్ నాయక్ మర్యాదపూర్వకంగా సోమవారం కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రామచందర్ రావు నాయకత్వంలో రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ బలమైన పార్టీగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూక్య శంకర్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శులు పెరుగు మధు యాదవ్, మైనంపాటి శ్రీనివాసరెడ్డి, జిల్లా నాయకులు నియోజకవర్గ నాయకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తురాలికి వెండి సొమ్ములు అప్పగింత

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరి గుట్ట కొండపైభక్తురాలు చిలుకూరు జ్యోతి సిరిపురం విలేజ్ ఘనపూర్ మండల్ సోమవారం కొండపైన దర్శనానికి వెళ్లే సమయంలో బ్యాగ్ మర్చిపోయినందున బ్యాగు గట్టు శేఖర్ ఆలయ హోమ్ గార్డ్ పావురాల శ్రీశైలం 8 తులాల వెండి భక్తురాలికి అందజేయడం జరిగింది డ్యూటీ ఆఫీసర్ ఎస్పీఎఫ్ నాగేశ్వరరావు శ్రీనివాస్ రెడ్డి భక్తురాలికి అప్పగించడం జరిగింది. భక్తురాలు సంతోషం వ్యక్తం చేశారు. పలువురు భక్తులు స్థానికులు గట్టు శేఖర్‌ను అభినందించారు.



# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కోదాడ, మేజర్‌న్యూస్ : మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు స్థానిక కోదాడ పట్టణంలో బస్టాండ్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం మరియు మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండాను ఎగరవేసి, మంద కృష్ణ మాదిగ జన్మదిన కేకును కట్ చేశారు. అనంతరం ఎంఎస్‌పి జిల్లా అధికార ప్రతినిధి, ఏపూరి రాజు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత, మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సుప్రీంకోర్టును మరియు ప్రధాన మంత్రిని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిని మెప్పించి మాదిగల 30 సం ఆకాంక్ష ఆయన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సాధించుకున్నామని తెలిపారు. భవిష్యత్తులో మంద కృష్ణ మాదిగ సబ్బండ వర్గాల సమస్యల ఎజెండాతో, రాజ్యాధికార సాధించే దిశగా జరిగే పోరాటంలో మనమంతా సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మార్పీఎస్ తొలితర ఉద్యమ సీనియర్ నాయకులు అయిన కర్ల కాంతారావు, గంధం బంగారు బాబు, వంగాల పిచ్చయ్య, గంధం పాండు, చీమ శ్రీను, గుండెపంగు రమేష్, కాంపాటి పుల్లయ్య, లను శాలువా మరియు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, విహెచ్ పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

***బీబీనగర్ :*** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా




పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన పురస్కరించుకొని ఎమ్ఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు మద్దూరి నర్సింగరావు ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా ఆవిర్బావ దినోత్స వేడుకలు నిర్వహించారు.అంతకు ముందు పట్టణ కేంద్రంలోని సంజీవ కాలనీలో ఎమ్ఆర్‌పీఎస్ పట్టణశాఖ అధ్యక్షులు గోసుకొండ మహేష్ ఆధ్వర్యంలో ఆవిర్బావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండ ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి పింగల్ రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్,ఇటుకల దేవేందర్, సందిగారి బస్వయ్య,సోమార పు చంద్రయ్య,గౌసుకొండ సంజీవరావు,సోమారం శంకర్, పొట్ట అంజయ్య,పొట్ట నవీన్‌కుమార్,మద్దూరి జంగయ్య,టంటం జహంగీర్, మన్నె రాజేందర్,పొట్ట నరసింహ,పొట్ట వెంకటేశ్వర్లు,మహేష్,పొట్ట వెంకటేష్,పొట్ట నరేష్, రాజు, ఎమ్ఆర్‌పీఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# తేనేటి విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భగత్



హాలియా, మేజర్‌న్యూస్ : అనుముల మండలం, పంగవాణి కుంటా గ్రామం మాజీ ఎంపీటీసీ ఊర్లగొండ వెంకటయ్య నివాసంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి "తేనేటి విందులో" పాల్గొన్న నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, పట్టణం అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి, మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నల్గొండ సుధాకర్, మాజీ మార్కెట్ డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, సురభి రాంబాబు,మాజీ సర్పంచ్ రాము, పట్టణం ప్రధాన కార్యదర్శి దోరెపల్లి వెంకటేశ్వర్లు, పట్టణం యూత్ అధ్యక్షులు సైదా చారి, రెడ్డిపల్లి జానకి రాములు, గార్లపాటి యల్లయ్య,ఇరగడిండ్ల ఇద్దయ్య, నారాయణ రెడ్డి, సైదా రాజు, నర్సింగ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### స్థానిక సంస్థల ఎన్నికల్లో

# కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు

### స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి

### కోదాడ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



కోదాడ, మేజర్‌న్యూస్ : అమలు చేయలేని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 18 నెలల దాటిన హామీలు నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని, కోదాడ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు మల్లయ్య యాదవ్ విమర్శించారు. సోమవారం కోదాడ పట్టణంలోని మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ నివాసంలో కోదాడ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులతో సమావేశం ఆయన మాట్లాడారు. బాగున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో విజయం సాధించేందుకు పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పార్టీ అన్ని రకాలుగా అండగా ఉంటుందని తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారంతో సంబంధం లేకుండా గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరాలని ఆయన ఆకాంక్షించారు.భారత దేశ చరిత్రలో అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే ఇంత ప్రజా వ్యతిరేకత మూట గట్టుకున్న ప్రభుత్వం ఎక్కడా లేదని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన ఏ ఒక్క పని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించలేకపోతోందని, వాళ్లు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇంకా ప్రారంభించలేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి, వైఫల్యాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలు హామీలు అమలు చేయాలని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రజలను మరో సారి మోసం చెయ్యడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది అని ఆయన తెలిపారు.రూ. 2 లక్షల రుణాలను మాఫీ చేసేందుకు డిసెంబర్ 9న సంతకం పెడుతా అన్నారు. ఇప్పటి వరకు కోదాడ నియోజకవర్గంలో ఏ ఒక్క గ్రామంలో పూర్తిగా రుణమాఫీ జరుగలేదు అని, కేవలం 48 % మందికి రుణమాఫీ చేసి రుణమాఫీ పూర్తి అయిందని తెలిపారు. కేసీఆర్ హయాంలో నాట్లప్పుడు రైతుబంధు పడేదని, ఇప్పుడు ఓట్లప్పుడు పడుతున్నాయి అని విమర్శించారు.కేసీఆర్ జమ చేసిన రూ. 7600 కోట్లను పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లప్పుడు వేశారని, వానాకాలం పంటకు రైతుబంధు ఇవ్వలేదు అని అన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 15 వేలు రైతుభరోసా ఇచ్చిమాట నిలబెట్టుకోవాలి అని డిమాండ్ చేశారు.ప్రతి గ్రామంలో వాట్సాప్ గ్రూప్ లు, సోషల్ మీడియా సిద్దం చేసుకోవాలని, కేసీఆర్ హయంలో ఎలా ఉంది, ప్రస్తుతం ఎలా ఉంది అనే అంశాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చెప్పాలని ఆయన సూచించారు. కరెంటు కోతలు, రైతు భరోసా, మహిళలకు నెలకు రూ. 2,500 ఇవ్వకుండా ఎలా మోసం చేసారనే అంశాలను ఇప్పటినుండే చెప్పాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ సూచించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనలను తీసుకొని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కోదాడ లో మెజారిటీ సీట్లు గెలిచేవిధంగా ప్రణాళికలు సిద్దం చేయాలని ఆయన పార్టీ నేతలకు సూచించారు. కోదాడలో 100 పడకల ఆసుపత్రి తన సహాయం లోనే టీఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూర అయిందని, సమీక్షల పేరుతో కాలం గడుపుతున్నారని విమర్శించారు. గతంలో నాపై ఏ వ్యాపారాలపై అయితే ఆరోపణ చేశా రో, అవే వ్యాపారాలు ఇప్పుడు స్వేచ్ఛగా జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్, మాజీ ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షులు నయుం, మండల పార్టీ అధ్యక్షులు రమేష్, నర్సిరెడ్డి, జానకి రామాచారి, భూపాల్ రెడ్డి, నాయకులు సురేష్ నాయుడు, మద్ది మధుసూదన్ రెడ్డి, ఇమ్రాన్ ఖాన్, కర్ల సుందర్ బాబు, కౌన్సిలర్లు లలిత, రామారావు, వెంకట్, చంద్రశేఖర్ నియోజకవర్గ పార్టీ నాయకులు, జిల్లా నాయకులు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 50 వేల మందితో భారీ బహిరంగ సభ

## ఎమ్మెల్యే మందుల సామెల్



తిరుమలగిరి మేజర్ న్యూస్ : ఈ నెల 14న 50 వేల మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. సోమవారం జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం అధికారులతో కలిసి సభ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ డిసెంబర్ 07-2023లో సిఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన నాటి నుండి నియోజక వర్గంకు వచ్చిన నిధులపై పూర్తిస్థాయిలో సమీక్షా నిర్వహించామని అన్నారు. 15 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రేషన్ కార్డుల జారీ ప్రక్రియ దళిత నియోజకవర్గమైన తుంగతుర్తి నియోజకవర్గంలో నిర్వహించాలని జిల్లా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని అడిగిన వెంటనే సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకవెళ్లగా అందుకు సిఎం సానుకూలంగా స్పందించారని అన్నారు. ఈ ప్రతిష్టాత్మకమైన సభకు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ఆహ్వానించడానికి సిఎం ఢిల్లీకి వెళ్లారని పూర్తి సమాచారం రావాల్సి ఉందని అన్నారు. నియోజకవర్గంలో దాదాపు 1400 వందల కోట్లతో అభివృద్ధి చేశామని అన్నారు. సభలో 1000 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు సిఎంను కోరడం జరుగుతుందని అన్నారు. దళిత నియోజకవర్గమైన తుంగతుర్తి నియోజకవర్గానికి 1500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చారని అన్నారు. నియోజక వర్గంలో విద్యా, వైద్యం, ఇరిగేషన్, పౌరసరఫరాలకు అధిక ప్రాధాన్యత ఇసతున్నామని అన్నారు. ఈ సభతో తుంగతుర్తి నియోజకవర్గ రాష్ట్ర చరిత్రలో నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, జిల్లా ఆర్డివో వేణుమాధవ్, ఎమ్మార్వోలు, ఏఈలు, డిఈలు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటాలు : ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం




మర్రిగూడ, మేజర్‌న్యూస్ : కష్టజీవుల రాజ్య స్థాపన కోసం నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ పార్టీ పోరాటాలు చేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. సోమవారం మర్రిగూడెం మండల కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజలను పాలక పార్టీలు సంక్షేమ పథకాల ఎరతో నిరంతరం భ్రమలలో ముంచుతూ వారి సమస్యల పరిష్కారంకి కృషి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. 10 సంవత్సరాల క్రితం ప్రారంభమైన డిండి ఎత్తిపోతల, శివన్న గూడెం రిజర్వాయర్ పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడ అనే చందంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ఎల్‌బీసీ దిండి డిండి ఎత్తిపోతల పథకాలకు అధిక నిధులు కేటాయించి త్వరగా తిన పనులు పూర్తిచేసి సాగు త్రాగునీరు అందించాలని కోరారు. చౌటుప్పల ప్రాంతంలోని కాలుష్య ఫార్మా కంపెనీల అనుమతుల రద్దు కోసం పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనకు సన్నద్ధమైతున్నట్లు తెలిపారు. దివిస్ విషకోరాల నుండి ఈ ప్రాంత ప్రజలను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. జూలై 15న దేవరకొండ పట్టణంలో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. సిపిఐ పోరాటాలకు ఆకర్షితులై శివన్నగూడెం రామ్ రెడ్డి పల్లి గ్రామాల చెందిన పలువురు జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పార్టీ కండువా కప్పి చేర్చుకున్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బిక్షం రెడ్డి, మండల కన్వీనర్ బుర్ర శేఖర్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బూడిద సురేష్ మండల కార్యవర్గ సభ్యులు కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా యూరియా సరఫరా చేయాలి

## మంత్రి తుమ్మల ఎరువుల విషయంలో అసంబద్ధమైన ప్రకటనతో రైతుల్లో ఆందోళన

### బిజెపి సీనియర్ నాయకులు, కనగాల వెంకట్రామయ్య



కోదాడ, మేజర్‌న్యూస్ : రైతులకు ఇబ్బంది లేకుండా యూరియా సరఫరా చేయాలి అని బిజెపి సీనియర్ రాష్ట్ర నాయకులు కనగాల వెంకటరామయ్య సోమవారం జరిగిన సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వం పై ఎరువుల విషయంలో అసంబద్ధమైనటువంటి ప్రకటనలు చేయడం వల్ల రాష్ట్రంలో ఉన్నటువంటి రైతాంగ మొత్తం ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కొరతకి పరోక్షంగా కారణమైన విషయం మనందరికీ తెలిసిన విషయం అన్నారు. గత 11 సంవత్సరాలుగా నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత భారతదేశం మొత్తంలో కూడా వ్యవసాయ రంగాన్ని అనేక రకాలుగా ప్రోత్సహిస్తూ అన్ని విధాలుగా రైతులను ఆదుకుంటున్నారని అన్నారు. గతంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎరువుల కోసం దుకాణాల వద్ద గోదాముల వద్ద పోలీసులు లాఠీ చార్జీలు చేశారని గుర్తు చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చాక ఎరువుల సరఫరా లో ఇబ్బంది రాలేదని రాష్ట్ర ప్రభుత్వం అనాలోచిత విధానాలు ప్రకటన ల తో రైతుల్లో అయోమయం ఏర్పడిందని అన్నారు. ఒక కట్ట యూరియా తీసుకోవాలంటే చెప్పులు లైనులో పెట్టిన పరిస్థితులు ఉన్నాయన్నారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకి ముఖ్యంగా ఎరువుల విషయంలో ఏనాడు కూడా కొరత రాకుండా సరిపడ గా ఉండే విధంగా ముందుగానే ప్లాన్ చేసుకొని ఖరీఫ్ గాని రబి గాని కావాల్సిన ఎరువులు పథకం ప్రకారంగా దశలవారీగా పంపించేటటువంటి ఒక ఆనవాయితీ నరేంద్ర మోడీ చేశారు అని తెలిపారు. యూరియాను అధిక మొత్తంలో ప్రాథమిక సహకార సంఘాలకు సరఫరా చేసిట్లయితే ఈ పరిస్థితి రాకుండా ఉండేది అన్నారు. కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం బురదజల్లే ప్రయత్నం చేస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించి రైతులని వెంటనే ఆదుకోవాలి అని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలి

## ఓబీసీ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : గూడు లేని నిరుపేదలకు ప్రభుత్వం కల్పించిన ఇందిరమ్మ పథకాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలి ఓబీసీ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్ కోరారు.సోమవారం మండలంలోని ఇప్పర్తి గ్రామంలో కొండోజు ప్రకృతమ్మకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్లకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం ఇందిరమ్మ లబ్ధిదారులు నిర్మించుకావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు దుగ్గంపూడి పద్మా రెడ్డి, చీమల రాజు యాదవ్, ఆవుల శ్రీనివాస్ యాదవ్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ లింగస్వామి, గ్రామపంచాయతీ కారోబార్ ఎర్రగోని లింగయ్య యాదవ్, మద్ది చంద్రారెడ్డి, ఈరటి సైదులు యాదవ్, కొండోజు వెంకటేశ్వర్లు, నక్కల గాంధీ, వర్జాల పరమేష్, మేకల శేఖర్, కొండోజు విఠలాచారి, వెన్న రామ్ రెడ్డి, కొండోజు కవిత, మేరెడ్డి నీరజ తదితరులు పాల్గొన్నారు.

# బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ తరగతులు



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ఎలక్షన్ బూత్ లెవెల్ అధికారులకు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి, రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీదేవి సమక్షంలో ఓటరు జాబితా సవరణపై బిఎల్ఓలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, డిప్యూటీ తాసిల్దార్ శేఖర్, ఆర్ఐ జమీర్, ట్రేడర్లు వెంకటేశ్వర్లు, బాలరాజ్ తదితరులు హాజరయ్యారు.

***<u>చింతపల్లి :</u>*** బూతు స్థాయి అధికారులకు తహిసిల్దార్ ఆఫీస్‌లో జాతీయ స్థాయి శిక్షణ శిబిరం నిర్వహించినట్లు దేవరకొండ ఆర్‌డి ఓ.రమణారెడ్డి తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శాలకు అనుగుణంగా పనిచేయాలని బిఎల్ఓ లకు ఆర్డిఓ రమణారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రమాకాంత్ శర్మ, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, రెవెన్యూ సిబ్బంది, ప్రశాంత్ ఉన్నారు.



సూర్య



# గురు పౌర్ణమి వేడుకలు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : షిరిడి సాయిబాబా చారిటబుల్ ట్రస్ట్, శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయం పాతగుట్ట రోడ్ యాదగిరిగుట్ట,,గురు పౌర్ణమి ఆహ్వానం, తేదీ 10-7-2025 గురువారము వ్యాస పౌర్ణమి సందర్భంగా యాదాద్రి క్షేత్రంలో పాతగుట్ట వెళ్ళు మార్గంలో షిరిడి సాయినాధుని దేవాలయంలో గురు పౌర్ణమి సందర్భంగా విశేష పూజలు జరుపబడుచున్నవి. ఇందులో భాగంగా బాబా వారికి మరియు దత్తాత్రేయ స్వామివారికి 108 లీటర్ల ఆవుపాలతో అభిషేక మహోత్సవము జరుపబడుతుంది. గురు మండల పాదుక పూజలు, ఈ ఆలయంలో నిత్య పూజలు అందుకుంటున్న అపూర్వమైన యంత్ర రాజములకు విశేష పూజా కార్యక్రమంలో అర్చనలు, పుష్పార్చనలు భక్తులచే స్వయంగా జరుపబడుచున్నది. మధ్యాహ్నము 12 గంటలకు హారతి, భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం మహోత్సవము జరుపబడుతుంది. సాయంత్రము ధూపుహారతి, పల్లకి సేవ, భజన, ఊరేగింపు, రాత్రి షేజహారతి, పవళింపు సేవ, తీర్థ ప్రసాద వితరణ జరుపబడుతుంది. కావున భక్తులు ఈ యొక్క వ్యాస పౌర్ణమి గురు పౌర్ణమి పూజలు అధిక సంఖ్యలో పాల్గొని దత్తాత్రేయ స్వామి వారిని, శిరిడి సాయినాధుని దర్శించి, తరించి, తీర్థ ప్రసాదములు స్వీకరించగలరని మనవి. నంబర్ 9247899737 ఆలయ ప్రధాన అర్చకులు ఆరుట్ల రాఘవాచార్యులు.

# తహసీల్దార్‌కి రైతు సమస్యలపై వినతి పత్రం అందజేత

## బిజెపి పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : సోమవారం పట్టణంలో తాసిల్దార్‌కి బిజెపి ఆధ్వర్యం లో రైతు సమస్యల పైన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్ మాట్లాడుతూ రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ పేరుతో రైతులను వంచించింది తప్ప వాళ్లకి ఇలాంటి మేలు చేయలేదు. రుణమాఫీ చేస్తానని చేయకుండా రైతులను బ్యాంకులో చుట్టూ తిప్పుతున్నారు. రైతు భరోసా కూడా చాలామందికి పడలేదు. ఎకరం భూమి ఉంటే రెండు గుంటలకు మాత్రమే రైతు భరోసా అందింది. కౌలు రైతులకు సహాయం ఇంతవరకు అందలేదు. సన్నాలకు ఇస్తానన్న బోనస్సు లేదు యూరియా కేంద్రం అందిస్తున్న కూడా సరిగా పంపిణీ చేయకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారు. నీళ్ల ఐలయ్య గా చెప్పుకునే స్థానిక ఎమ్మెల్యే ఐలయ్య వీరి సొంత మండలంలో పొలాలకు నీళ్లు లేక కరెంటు లేక చాలామంది పంటలు వేయకుండా ఉన్న పరిస్థితి కనిపిస్తుంది. నీళ్ల ఐలయ్య కాదు రీల్స్ ఐలయ్య అని జనం అనుకుంటున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. హంగు ఆర్భాటాలకే తప్ప రైతులకు మేలు చేసింది ఏమీ లేదు. రైతు బీమా కూడా ఈ ప్రభుత్వం ఎల్ఐసి కి డబ్బులు చెల్లించడం లేదు. వీటి మీద స్థానిక తాసిల్దార్ కి భాజపా ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాదురి అచ్చయ్య, జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు కిషన్ నాయక్, బిజెపి మండల మాజీ అధ్యక్షులు గుంటిపల్లి సత్యం, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గోపగాని ప్రసాద్ గౌడ్, దేవరకొండ నారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి జెల్లబాంచందర్ ,మందోజి నరేష్ కార్యద ర్శులు సుంచు శ్రావణ్, దొమ్మాట ప్రభాకర్ పలుగుల సురేష్ ఆవుల సత్యనారాయణ ఆలేటి కర్ణ కిసాన్ మోర్చా అధ్యక్షులు రాజిరెడ్డి జిల్లా కౌన్సిల్ నెంబర్ మహేష్ గౌడ్, ఉపాధ్యక్షులు ఏలూరి సత్యనారాయణ, కొత్తపల్లి రమేష్, దొమ్మాట నరేష్,వాల్మీకి అజయ్ సుదగాని శివ బండకింది సాయి ప్రవీణ్ ,చింతల శ్యామ్, భాను కళ్యాణ్, నాగేందర్, శ్రీనాథ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారిని దర్శించుకున్న శ్రీ శ్రీ శ్రీ త్రిదండి రామచంద్ర జీయర్ స్వామీ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి దర్శనార్థము లిశ్రీ శ్రీ శ్రీ త్రిదండి రామచంద్ర జీయర్ స్వామీజీ జీయర్ మఠం కాకినాడ వారు చాతుర్మాసం పూర్తగు వరకు శంషాబాద్ లో ఉంటారు వీరు ఆలయమునకు విచ్చేసియున్నారు. ఆలయ సంప్రదాయం ప్రకారము వారికి కార్యనిర్వాహణాధికారి శ్రీ వెంకట్రావు ఐఏఎస్ గారి ఆధ్వర్యములో పూర్ణకుంభం స్వాగతం పలికిన ఆలయ ప్రధాన అర్చకులు, ఆర్చకబృందంఅంతరాలయములో శ్రీ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేదపారాయణం చేసిన వేద పండితులు.చాతుర్మాసా దీక్ష ప్రారంభ మాసములో శ్రీ స్వామి వారిని దర్శించుకొని ధన్యులమైనట్లుగా పేర్కొన్నారు. ప్రతీ క్షేత్రములో భగవంతుడు కొలువై ఉంటుండగా ఈ క్షేత్రములో భగవంతుడితో పాటు ఆళ్వార్లు కూడా కొలువై ఉండటం ఈ క్షేత్ర విశిష్టత గా చెప్పారు. శ్రీ స్వామి వారి ఆశీస్సులు భక్తులందరకు ఉండాలని మంగళశాసనములు చేసినారు.

# శివాలయంలో స్పటిక లింగానికి పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి అనుబంధ ఆలయం శివాలయంలో శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వరుని ఆలయంలో సోమవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు. యాదాద్రి శ్రీలక్ష్మీ నారసింహ స్వామి వారి ఆలయంలో నిత్య పూజలు కొనసాగుతున్నాయి. యాదాద్రి కొండ పై అనుబంధ దేవాలయం శివాలయంలో పర్వత వర్ధిని శ్రీ రామలింగేశ్వరుడుకి అర్చకులు రుద్రాభిషేకం, రుద్ర హోమం ప్రత్యేక పూజలు చేశారు, పార్వతీ దేవిని కొలుస్తూ శివాలయం ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలోని అర్చకులు కుంకుమార్చన జరిపారు.ఉదయం,శివునికి అభిషేక పూజలు నిర్వహించారు, వివిధ రకాల పూలతో బిల్వ పత్రాలతో,ప్రత్యేకంగా అలంకరించి, స్వామి వారిని ఆరాధించారు, వేద మంత్రోచ్చారణ చేత ప్రత్యేక మంగళ హారతులతో స్వామి వారిని కొలిచారు. అనంతరం స్వామి వారిని భక్తులకు దర్శింప చేశారు.

## రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్

# టోర్నమెంట్‌కి ఎంపికైన సెయింట్ జోసెఫ్ హైస్కూల్ విద్యార్థులు

నందికొండ, మేజర్‌న్యూస్ : నందికొండ మున్సిపాలిటీలోని సెయింట్ జోసెఫ్ హై స్కూల్ విద్యార్థులు ఈనెల 6వ తారీఖున సూర్యాపేట గవర్నమెంట్ జూనియర్ కళాశాల ఆవరణంలో జరిగిన అండర్ 18 బాస్కెట్బాల్ సెలక్షన్స్ యందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన జే సుప్లవి రాజ్, ఎస్కే రిజ్వానా, డి కరుణ, కే మహేష్, జహీరా, బి పూజ లు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లుగా సెయింట్ జోసెఫ్ హై స్కూల్



పిఈటి కిరణ్ కుమార్ తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు ఈనెల 11 నుంచి 13వ తారీకు వరకు గద్వాల జిల్లా ఉత్తనూర్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్ళనున్నారని కిరణ్ కుమార్ తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ లలిత, సిస్టర్ క్లారా, పిఈటి కిరణ్ కుమార్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## అభివృద్ధి ప్రదాతలు ఉత్తమ్, పద్మావతిల పై

# విమర్శలు చేసే అర్హత మల్లయ్య యాదవ్‌కు లేదు



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ హుజూర్ నగర్ అభివృద్ధి ప్రదాతలు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లపై ఆరోపణలు చేసి అర్హత టిఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కు లేదని కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు సుందరి వెంకటేశ్వ ర్లు సోమవారం తీవ్రంగా విమర్శించారు. ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్న మల్లయ్య యాదవ్ ఒక్క అభివృద్ధి పని చేయకుండా నిర్లక్ష్యం చేసినందు వల్లనే ప్రజలు ఘోరంగా ఓడించారని, ఉత్తం పద్మావతిని గెలిచిన ఐదు నెలలోనే కుమార్ రెండు వేల కోట్ల అభివృద్ధి పనులు మంజూరు చేసి నేడు విజయవంతంగా కుమ్మరంగా పనులు జరుగుతున్నాయని అన్నారు. ప్రతి గ్రామానికి డబల్ రోడ్లు వేయిస్తున్న ఘనత వారిదేనని అన్నారు. వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని ప్రజల్లో మనుగడ కోసం ఉత్తమ పద్మావతిలపై ఆరోపణలు చేస్తున్నారని, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని అన్నారు. మరో మారు అభివృద్ధి ప్రదాతలపై అవాకులు చివాకులు పేలితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

# సరిహద్దుల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



నందికొండ, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ లోని అంతర్రాష్ట్ర పోలీస్సరిహద్దు తనిఖీ కేంద్రం వద్ద సోమవారం సాయంత్రం నందికొండ ఎస్సై ముత్తయ్య ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు, ఈ సందర్భంగా తెలీక పాటి వాహనాలు భారీ వాహనాలతో పాటు ద్విచక్రవాహనాలను ఆపి బ్రీత్ ఎనైజర్‌తో తనిఖీలు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపినా, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోయినా, వాహనాలకు అనుమతి పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్ లేకపోయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. రెండు రోజుల క్రితం ఇదే ప్రదేశంలో వాహనతనిఖీలు చేస్తూ ఉండగా అంతర్రాష్ట్ర బైకు దొంగను పట్టుకొని బైకులు స్వాధీనం చేసుకోవడం గమనార్హం. ఈ తనిఖీల్లో పోలీస్ హెడ్ కానిస్టేబుల్ శంకర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్‌: ఈ నెల 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఐఎన్‌టియూసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్యగౌడ్ కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని ఇందిరాభవన్‌లో ఆల్ ట్రేడ్ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్దాలుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 9న జరగ నున్న సార్వత్రిక సమ్మెలో భాగంగా ఆల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన చేపట్టనున్నామని తెలిపారు. మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాల సవరణను నిలుపుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బ్లాక్ ఐఎన్‌టియూసి అధ్యక్షులు చిట్యాల అమర్ నాథ్‌రెడ్డి,ఏఐటియూసి జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్, ఐఎన్‌టియూసి మండల అధ్యక్షులు మేళ్లచెర్వు ముక్కంటి, జెట్టి ప్రసాద్, సలిగంటి జానయ్య, చప్పిడి సావిత్రి, వీరబాబుగౌడ్, కోళ్లూరి రాము,కాకిలేటి సుబ్బారావు, వీరన్న, కామిశెట్టి అంజయ్య పాల్గొన్నారు.

**చండూరు :** జూలై 9న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రద



చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు దోటి వెంకన్న దేశవ్యాప్తంగా ఉన్న పరిస్థితిని సముచితంగా పరిశీలించిన తర్వాత, దేశంలోని బాధ్యతాయుతమైన దేశభక్తి పౌరులలో అంతర్భాగంగా కార్మిక కోడ్‌ల అమలు, కార్మికులు, రైతులు మరియు సాధారణంగా ప్రజల ఇతర చట్టబద్ధమైన డిమాండ్లకు వ్యతిరేకంగా జూలై 9, 2025 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను నిర్వహించాలని కోరారు. కేంద్రంలో మరియు అనేక రాష్ట్రాలలో ప్రభుత్వాలచే చురుకుగా మద్దతు ఇవ్వబడిన యజమానుల వర్గం అన్ని సంస్థలలోని కార్మికులు మరియు ఉద్యోగులపై దాడులను కొనసాగిస్తుందని అలాగే పని గంటలను ఏకపక్షంగా పెంచుతున్నారన్నారు. చట్టబద్ధమైన కనీస వేతనాలు, సామాజిక భద్రతా ప్రయోజనాలను ఉల్లంఘిస్తున్నారని కార్మికులను, ముఖ్యంగా కాంట్రాక్టు కార్మికులను శిక్షార్హత లేకుండా తొలగించారు. ఇవి అపఖ్యాతి పాలైన కార్మిక కోడ్‌లను బ్యాక్‌డోర్ ద్వారా అమలు చేయడానికి జరుగుతున్న దారుణమైన ప్రయత్నాలు తప్ప మరొకటి కాదు. అదే సమయంలో కార్మిక సంఘాలు పదే పదే ఒప్పించినప్పటికీ, దేశంలోని అన్ని రంగాల నుండి సమ్మె నోటీసులు అందుకున్నప్పటికీ, ప్రభుత్వం కేంద్ర కార్మిక సంఘాలను కలవడానికి, సంప్రదించడానికి లేదా భారత కార్మిక సమావేశాన్ని నిర్వహించడానికి పట్టించుకోలేదు. ఈ నేపథ్యంలో, దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక ప్రజలు మరియు వారి యూనియన్లు సార్వత్రిక సమ్మెకు తమ సన్నాహాలను తీవ్రంగా కొనసాగించాలని, జూలై 9, 2025న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు పిలుపును భారీ విజయవంతం చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర రంగాల సమాఖ్యలు/సంఘాల ఉమ్మడి వేదిక పిలుపునిచ్చింది. అదే సమయంలో, కార్మిక సంఘాల ఉద్యమం యొక్క సానుకూల విధానాన్ని భారత ప్రభుత్వం ప్రతిస్పందించాలని మరియు కార్మిక కోడ్‌లు, పని పరిస్థితులు, కార్మికుల హక్కులకు సంబంధించిన ఇతర చట్టబద్ధమైన డిమాండ్లు, వ్యక్తిగతంగా, సమిష్టిగా, ఏకపక్షంగా ముందస్తు చర్యలు తీసుకోకుండా ఉండాలని మరియు దేశం మొత్తం ఎదుర్కొంటున్న ఈ క్లిష్ట సమయంలో ఎలాంటి రెచ్చగొట్టే చర్యలకు పాల్పడవద్దని ఏఐటీయూసీ డిమాండ్ చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో సివిల్ సప్లై కార్మికులు కుక్కల నాగార్జున, కావలి శ్రీను, గంట కప్పు ధర్మ, నీలకంఠం నాగరాజు, కావలి కుమార్, కల్లెట్ల నరసింహ, బొడ్డు రమేష్, కావలి గోపి, శంకర్, కావలి నాగేంద్రబాబు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్ రూరల్ :** ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో మోడీ ప్రభుత్వానికి దిమ్మ తిరగాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ, ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు.సోమవారం సిపిఎం పార్టీ, ప్రజా సంఘాల ఆ్వర్యంలో నిర్వహించిన మోటార్ సైకిల్ ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. 11 సంవత్సరాల కాలంలో కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అనుసరించడం జరుగుతుందన్నారు. ప్రజల సంపదను దోచి, ముగ్గురు నలుగురు చేతితో పెట్టడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. సకల జనుల సమ్మెలో వ్యాపారవర్గాలు, ఉద్యోగస్తులు, రైతు కూలీలు,



సకల జనులు కదం తొక్కాలన్నారు. కార్యక్రమంలో వెంకటరెడ్డి,బ్రహ్మం,హుస్సేన్, సైదులు, శ్రీను,సోమయ్యగౌడ్, వెంకటనారాయణ, మురళీ, వీరమల్లు, వీరయ్య, నాగేశ్వరరావు, వీర స్వామి పాల్గొన్నారు.

**పెన్‌పహాడ్ :** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, వ్యవసాయ కార్మిక, రైతు



వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బైక్ ర్యాలీ తర్వాత జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ అధ్యక్షతన జరిగిన. రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడారు, మోడీ ప్రభుత్వం పదేళ్ల పాలనలో దేశాన్ని మొత్తం కార్పొరేట్ శక్తులకు అనుకూల చట్టాలను అమలు చేస్తున్నారని అందులో భాగంగానే పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉండే.4 లేబర్ కోడ్ లు తెచ్చారని అన్నారు. చట్టాలను రక్షించుకోవడంకోసం ఈనెల 9న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పని 10 గంటల పని చేయాలని తెచ్చిన జీవో నెంబర్ 2 82 ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జీవో కాపీలను తగలబెట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు వీరబోయిన రవి, గుంజ వెంకటేశ్వర్లు, గుర్రం గోపాల్ రెడ్డి. మడ్డి అంజిబాబు, ధనియాకుల శ్రీనివాసు, కొండమీది రాములు, నెమ్మది పీరయ్య హమాలి, బిల్డింగ్ వర్కర్స్ ఒగ్గు జాను, చిన్నపంగి నాగరాజు, నరసయ్య, దూదియా, జగపతి, రాములు, మట్టయ్య, విజయ్ కుమార్. సైదులు, వీరస్వామి, ఏడుకొండలు, శీను నారాయణ. తదితరులు పాల్గొన్నారు.

**మిర్యాలగూడ టౌన్ :** జూలై 9 సమ్మె, మోడీ కార్పొరేట్ దోపిడీ, ధనిక వర్గాలకు



వ్యతిరేకంగా, జరుగుతుందని పోరాటల ద్వారా కార్మికులు సాధించుకున్న హక్కులను హరించే కేంద్ర ప్రభుత్వం పై శ్రామిక వర్గాల ప్రజా పోరాటమని, ముఖ్యంగా హిందుత్వ శక్తుల విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాటం అంటూ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య తెలియజేశారు. సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం మిర్యాలగూడ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం సిపిఎం కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పిల్లుట్ల సైదులు అధ్యక్షతన జరిగింది.సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ మోడీ, విధానాలకు వ్యతిరేకంగా , పోరాడే సంఘాలకు మా మద్దతు అని చెప్పిన రేవంత్ రెడ్డి 8 గంటల పది దినాన్ని 10 గంటలుగా మారుస్తామని ప్రకటించడం విడ్డూరంగా ఉందని వెంటనే ఆ విధానాన్ని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టరక్షణకు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాల రక్షణ కోసం రైతులకు కనీస మద్దతు ధర ఎం ఎస్ పి పై మోదీ సర్కారు చేసిన మోసం గురించి వెంకట్ ఘాటుగా ప్రస్తావించారు. పార్లమెంట్ ముందు హామీ ఇచ్చిన ఎం ఎస్ పి చట్టం నేడు అద్ఘాటన అయింది. రైతన్న బతుకు కష్టాల్లో ఉండగా, ప్రైవేటు కొనుగోళ్లకి మార్గం వేసే విధానాలు మళ్లీ తెరమీదకు వస్తున్నాయి. వ్యవసాయం కార్పొరేట్ పాలు చేయాలన్న కుట్ర సాగుతోంది," అని ధ్వజమెత్తారు.చట్టాలు వెనక్కి తీసుకున్నట్లు చూపించి, మళ్లీ అదే వ్యవస్థను కొత్త రూపంలో రిప్యాకేజింగ్ చేస్తున్నారు. రైతులను ప్రైవేట్ మార్కెట్ దాస్యానికి నెట్టే కుట్ర మళ్లీ మొదలైంది. విద్యుత్ స్మాట్ మీటర్లు వచ్చువి ఇది రైతుల పట్ల యుద్ధం మే కాదు మొత్తం గ్రామీణ ప్రాంతాలపై దాడి అని కార్మిక కోడ్స్ ద్వారా కేంద్రము 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్మికులను కార్పొరేట్లకు బానిసలుగా మార్చే చట్టాలే ఇవి. మోడీకి ఇవే ముద్దు కోడ్స్!" అని తీవ్రంగా విరుచుకుపడ్డారు.ఉపాధి హామీ చట్టంపై కేంద్ర మోడీ ప్రభుత్వం పగ తీర్చుకుంటోంది. బడ్జెట్ కుదింపు, ఆధార్ అనుసంధానం పేరుతో ఏకంగా 7 కోట్ల కూలీలను తొలగించారు. ఇప్పుడు ఏడాది మొదటి ఆరు నెలలు బడ్జెట్‌లో 60 శాతం మాత్రమే ఖర్చు చేయండి అని ఆదేశించడం చట్ట విరుద్ధం మాత్రమే కాదు ం పచ్చి కసితో కూడిన ద్రోహం. 70-80 శాతం పని దినాలు ఏప్రియల్ నుండి జూలై వరకూ ఉంటాయి. పట్టణాల్లోనూ ఉపాధి హామీ చట్టం ప్రవేశపెట్టాలి. కనీసం ?2.5 లక్షల కోట్లు బడ్జెట్ కేటాయించాలి," పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలి సంవత్సరానికి రెండు వందల రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు. జులై 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సభ్యులు రైతులు కార్మికులు వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వి వెంకటేశ్వర్లు%శ్రీ% జిల్లా కమిటీ సభ్యులు పెంటమల్ల సుకన్య మిర్యాలగూడ మండల అధ్యక్షులు కందుకూరి రమేష్ వేములపల్లి మండల కార్యదర్శి, రెమిడాల బిక్షం దామరచర్ల మండల కార్యదర్శి అందుగుల హనుమంతు అడవిదేవులపల్లి మండల కార్యదర్శి రమవాత్ రంగానాయక్ నాయకులు కన్నెగంటి సీతారాములు వోగోటి పూలమ్మ ఎండి ఖాజా మొయినుద్దీన్ అనంతుల అలివేలు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక చట్టాలను నివసిస్తూ ఈ నెల 9న చేపట్టిన దేశవ్యాప్త



సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో ఆయా కార్మిక సంఘాలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 26 కార్మిక చట్టాలను రద్దుచేసి కొత్తగా నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చిందని ఆరోపించారు దానివల్ల కార్మికులకు పనిభారం పడడంతో పాటు కార్మికుల సంక్షేమం నిర్వీరమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పని గంటలు పెంచడంతోపాటు, కార్మికుల హక్కులను కాలరాసేందుకు కేంద్రం కుట్ర పన్నిందని ఆరోపించారు. కార్మిక వ్యతిరేక చట్టాలను అడ్డుకునేందుకు అన్ని కార్మిక సంఘాలు ఈనెల 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేపట్టిందని అన్ని కార్మిక సంఘాలు కార్మికులు అత్యధికంగా హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య, రాయ సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు సయీద్, బి ఆర్ ఎస్ వి నాయకులు దుండిగల అంజయ్య, టి ఎన్ టియూసి అంజిబాబు, ఐఎన్టీయూసీ అధ్యక్షులు చాంద్ పాష, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పిల్లుట్ల సైదులు, సుకన్య, బిక్షం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను



నిరసిస్తూ, జూలై 9వ తారీకున జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో చింతపల్లి ఎంఈఓకి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నూనె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 39 కార్మిక చట్టాలను 4 కోడ్లుగా సమూనంగా కుదించి కార్మిక హక్కులను కాలరాస్తుందని, కేంద్ర కార్మిక ప్రజా వ్యతిరేక ప్రభుత్వం విధానాలను తిప్పి కొట్టాలని, ఆయన కోరారు. పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలను కు అనుగుణంగా కార్మికుల వేతనాలు ఇవ్వాలని, మధ్యాహ్నం భోజనం పథకంలో పనిచేస్తున్న కార్మికులు జీతాలు రాక, మెస్ బిల్లులు రాక, వారి కుటుంబాలు గడవక నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వమే కోడుగుడ్డు సప్లై చేసి గ్యాస్ సిలిండర్లు ఇచ్చి, వారికి కనీస వేతనం 26000వేల రూపాయలు పిఎఫ్, పిఎస్ఐ, సౌకర్యం ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన కోరారు. వారికి ప్రతినెల 5వ తారీఖు లోపు జీతాలు అకౌంట్‌లో పడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ చింతపల్లి మండలం అధ్యక్షులు మాడుగుల సైదులు, ఆ సంఘం మండల నాయకులు వెంకటమ్మ, మణమ్మ, కౌసల్య, సైదమ్మ పాల్గొన్నారు.

## చెత్త సేకరణ పై అవగాహన

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపల్ పరిధిలోని 10 వార్డు కాశవాడలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా కమిషనర్ ఆదేశాను సారం తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్తను వేరు చేసి సేకరించుటపై మున్సిపల్, మెప్మా సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. పట్టణ ప్రజలు తడి, పొడి, హానికరమైన చెత్తను వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందించాలని, మోత్కూరు పట్టణమును పరిశుభ్ర పట్టణముగ చేయుటకు పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈఈ శ్రవణ్ కుమార్, సానిటేషన్ సూపర్ వైజర్ వీరస్వామి, వార్డు ఆఫీసర్ మహేశ్, ఆర్పీలు, పారిశుధ్య సిబ్బంది కాలనీవాసులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలతో తండ్రి ఆదర్శాలను కొనసాగిస్తున్న మాజీ సర్పంచ్

## – పేద విద్యార్థులకు సైకిళ్లను అందించి ధాతృత్వం చాటుకున్న మాజీ సర్పంచ్ శిరీషకొండారెడ్డి



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్‌: సర్పంచ్ పదవీకాలం పూర్తయిన మండలంలో ఓ మాజీ సర్పంచ్ సేవా కార్యక్రమాలు మాత్రం కొనసాగు తూనే ఉన్నాయి.వివరాల్లోకి వెళ్లితే మండలంలోని వేపలసింగారం గ్రామానికి చెందిన గ్రామ మాజీ సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి గ్రామంలోని ఆర్‌సిఎం స్కూల్‌కు దూర ప్రాంతం నుండి చదువుకోవడానికి నడిచివస్తూ ఇబ్బందులకు గురవుతున్న పేద విద్యార్థిని విద్యార్థుల ప్రయాసలను గుర్తించిన ఆమె సోమవారం పాఠశాలలోని 20 మంది పేదవిద్యార్థులకు సైకిళ్లను ఆర్‌సిఎం చర్చి ఫాదర్ అల్లం బాలరెడ్డి, పాఠశాల హెచ్‌ఎం ఉషా, ఆజీ జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.పుట్టిన ఊరిపై మమకారంతో కొండారెడ్డి తండ్రి వెంకటరెడ్డి అనేక సేవా కార్యక్రమాలను చేసేవారు వారి యొక్క ఆదర్శాలను పునికిపుచ్చుకున్న కొండారెడ్డి గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.అందులో భాగంగా తండ్రి వెంకటరెడ్డి పేరు మీద గ్రామంలో జబ్బు పడిన ప్రజలందరికి అనతికాలంలో వైద్యసేవలందిడ ంచేందుకు ఉచిత అంబులెన్స్, గ్రామప్రజల దాహార్తి తీర్చడానికి వాటర్ ట్యాంకర్లు అందుబాటులో ఉంచారు.గత కరోనా కాలంలో నిరాశ్రయులకు, వృద్ధులకు, కరోనా బారిన పడిన వారికి ఉచితంగా అన్నదానం చేసి ధాతృత్వం చాటుకున్నారు.పుట్టిన గ్రామం కోసం ఏదో ఒక మంచి కార్యక్రమం చేయాలనే ఉద్దేశంతో తన తండ్రి వెంకట్‌రెడ్డి పేరు మీద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండటంతో గ్రామప్రజలు, పెద్దలు వారిని అభినందిస్తున్నారు. గతంలో కూడా ఇదే గ్రామంలో మిట్టగూడెం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు 10 సైకిళ్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో సారెడ్డి భాస్కర్‌రెడ్డి, రెక్కల శంభిరెడ్డి, కుందూరు కోటిరెడ్డి, సాముల హరిలీల, నందిరెడ్డి సైదిరెడ్డి, నాగిరెడ్డి జోజిరెడ్డి, కుందూరు శ్రీనివాసరెడ్డి, ఓబుల్‌రెడ్డి, కర్నాటి శ్రీనివాసరెడ్డి, పెద్దారపు శంకర్, చడపంగు వెంకటేశ్వర్లు, వీరయ్య పాల్గొన్నారు.

### ఈనెల 13, 14న గద్వాలలో జరిగే ఆవాజ్

# 3వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

## - ఎంఏ ఇక్బాల్ ఆవాజ్ జిల్లా అధ్యక్షులు




**భువనగిరి జిల్లా బ్యూరో**

సోమవారం భువనగిరి పట్టణంలోని సుందరయ్య భవనంలో ఆవాజ్ జిల్లా కమిటీ సమావేశం ఎండి పాషా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆవాస్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ అవాజ్ సంఘం మైనార్టీల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించడమే కాకుండా మైనార్టీల పై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాట నిర్వహిస్తుందని మైనార్టీలలో అక్షరాస్యత వారి సామాజిక అసమానతలు రూపుమాపే విధం గా ఆవాజ్ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మైనార్టీలపై కక్ష సాధింపు చర్యలతో నిరంతరం వారిపై అణిచివేత కొనసాగిస్తుందని బిజెపి అధికారంలో ఉన్న కొన్ని రాష్ట్రాలలో మైనార్టీల ఇండ్లపై బుల్డోజర్లు నడిపిన చరిత్ర బిజెపికి ఉందని మైనార్టీలను భయభ్రాంతులను గురిచేసి ఈ సమాజంలో రెండవ తరగతి పౌరులుగా చూస్తున్న ఆర్ఎస్ఎస్ భావజాలానికి వ్యతిరేకంగా ఆవాజ్ నిరంతరం పోరా టం నిర్వహిస్తుందని దేశంలో ప్రజల మధ్య సోదర భావం పెరగాలంటే ఈ దేశానికి లౌకికవాద ప్రజాస్వామ్య మార్గమని దీని కోసం ఆవాజ్ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. మైనార్టీలపైతప్పుడు ప్రచారాలు చేసే బిజెపి పాలకులు మైనార్టీ స్థితిగతులపై అధ్యయనం చేసిన జస్టిస్ సచార్ కమిషన్ తమ నివేదికను ప్రవేశపడుతూ దేశంలో మైనార్టీల పరిస్థితి దళిత గిరిజనుల పరిస్థితుల కంటే దీనంగా ఉన్నాయని, వారి అభివృ ద్ధి కోసం అనేక సూచనలు చేసినప్పటికీ ఈ దేశాన్ని పరిపా లిస్తున్న బిజెపి పాలకులు గత 11 సంవత్సరాలుగా మైనార్టీల బతుకులు మారే విధంగా ఎలాంటి చర్యలు తీసుకోలేదని పైగా మైనార్టీలపై మూక దాడులకు పాల్పడే విధంగా కొన్ని వర్గాలను రెచ్చగొట్టే కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే దేశంలోని ప్రజల మధ్య ఐక్యత సోదర భావం ఉండి ముందుకు కదిలినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని అలా కాకుండా దేశంలో ఉన్న 20 శాతం మంది మైనార్టీల జీవన ప్రమాణాలు అట్టడుగున ద్విగజారిపోయి దేశం అభివృద్ధి చెందినప్పటికీ అది వికలాం గత్వమే అవుతుందని దేశంలోని అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందినప్పు డే అది నిజమైన అభివృద్ధి అని అన్నారు. గద్వాలలో జరుగుతున్న ఆవాజ్ 3వ రాష్ట్ర మహాసభలలో దేశంలో పెరిగిపోతున్న విద్వేషాలు మైనార్టీలపై జరుగుతున్న దాడులు లౌకికవాదానికి ఎదురవుతున్న సవాళ్లు ప్రజాస్వామ్య పరిరక్షణ లాంటి అంశాలపై అనేక చర్చలు జరుగుతాయని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్.కె.లతీఫ్ తుర్కకాశిల సంఘం రాష్ట్ర నాయకులు షేక్ ఇమాంపాషా ఆవాజ్ జిల్లా నాయకులు యూసుఫ్, అలీ ముక్తార్, హుస్సేన్, ఎండి జహీర్, ఎండి సాజిద్, ఎండి గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య పండిత అవార్డు గ్రహీత అనుభవ వైద్యులు కోండ సోమయ్య

**భువనగిరి జిల్లా బ్యూరో**

భువనగిరి పట్టణానికి చెందిన అనుభవ వైద్యులు కొండా సోమయ్య పారం పర్య వైద్య మహా సంఘం కమిటీ చేతుల మీదుగా సన్మానంతో పాటు వైద్య పండిత అవార్డును ఆదివారం అందుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తనకు అవార్డు రావడం సంతోషకర మన్నారు. సుమారు 45 ఏళ్లుగా వైద్య వృత్తిలో కొనసాగుతూ పేదలకు తక్కువ ధరకే వైద్యం అందిస్తున్నానని తెలిపారు. అవార్డు అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు పాల్గొన్నారు.



# బీఎల్ఓలకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వాలి


## ఆర్డీఓ కృష్ణారెడ్డి




బీబీనగర్,మేజర్,న్యూస్‌: మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం బీఎల్‌ఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆర్డీఓ కృష్ణా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన బూత్ స్థాయి విధులు,బాధ్యలు,కొత్త ఓటరు నమోదు సంబంధించిన విషయాల గురించి బీఎల్‌ఓలకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వాలని అన్నారు.ఈ శిక్షణలో అన్ని అంశాలను తెలియజేయాలని బీఎల్‌ఓలు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించే విధంగా తీర్చిదిద్దాలని సూచించారు.అధికారులు బీఎల్‌ఓలకు అర్థమయ్యే విధంగా శిక్షణ ఇవ్వాలని వారు మరింత బాధ్యతాయుతంగా పనిచేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.బీఎల్‌ఓలు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్యామ్‌సుందర్ రెడ్డి,డిఎల్‌ఎమ్‌టి న ర్సిరెడ్డి,ఎల్‌టిఎమ్‌టి చిత్రరంజన్,నరేందర్ రెడ్డి,బిక్షం శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ స్వర్ణగిరీశుడి నిత్య కళ్యాణం మహోత్సవం

**భువనగిరి జిల్లా బ్యూరో**



జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాం బరాలు ధరింపజేసి, సువర్ణభరిత వజ్రాభరణాలతో, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ స్వామివారి కల్యాణమహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు.ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంత రహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకు న్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.